# నీలి నీడలు

యస్.యన్. ఈశ్వర్‌రావు



ఆ రోజు ఫిబ్రవరి 27.

జనరల్ హాస్పిటల్‌లోని స్పెషల్ వార్డులో వాతావరణం అతి ప్రశాంతంగా వుంది. అక్కడక్కడనుండి అప్పుడప్పుడు సన్నని మూలుగులు వినవస్తున్నాయి. ప్రక్కరూములోనుండి మాటలూ, మధ్యమధ్యలో నవ్వులు వినబడుతున్నవి, నైట్ డ్యూటీలోవున్న నర్సులు. డాక్టర్లు కాలక్షేపంకోసం మాట్లాడుతున్నారు కాబోలు: అస్పష్టంగా కొట్టుకుంటున్న రోగివాడిలావున్న నర్సులబూట్ల చప్పుడులు చిన్నగా వినవస్తున్నాయి. నాలుగవ నెంబర్ బెడ్ మీదున్న పేషెంట్ బాధతో మూలుగుతున్నాడు.

శేఖర్ కండ్లకు అపరేషన్ చేసి నాలుగు రోజు లయింది. 28వ తేదీన కట్లు విప్పుతామని డాక్టర్లు నిర్ధారణచేసి చెప్పినారు. తను ఏరోజుకోసమైతే నిరీక్షించినాడో, ఆరోజు రానేవచ్చింది. తనకోసం రెండురోజులక్రితం హైదరాబాదునుండి రెక్కలు కట్టుకొని వచ్చిన ఇందిరను చూడగలుగుతాడు.

ఆ రోజునుండి తనూ, ఇందిరా చెట్టా పట్టా లేసుకొని రోడ్డుమీద నడుస్తారు.

ఆనాటి నుండి ఇందిరా, తనూ అనిర్వచనీయమైన, అవ్యక్తమైన ఆనందంతో, పొంది పులకలు వేసే మనసుతో, మంచులో తడిసిన మల్లెపువ్వుల సౌకుమార్యాన్ని, పడమటి లోయల వెనుక జారిపోయే దివాకరుని ముదురు ఎరుపు రంగులోని సౌందర్యాన్ని, సంధ్యవేళలో నీలిమబ్బుల క్రిందుగా స్వేచ్ఛగా ఎగిరే పక్షుల్ని తనివితీరా తన్మయత్వంతో తిలకిస్తారు.

చాలామంది ఆపరేషన్ అంటే భయపడతారు కాని తనకా భయంలేదు, ఇందిర సహచర్యంలో అపరేషన్ ఫెయిల్ కాదని శేఖర్ అంతరాత్మ పదే పదే చెప్పసాగింది.

అడుగుల సవ్వడి వినగానే శేఖర్ కాళ్ళను కొద్దిగా కదిలించాడు. ప్రక్కనే స్టూలు మీదున్న ఆపిల్స్, ఖాళీ గ్లాసు క్రిందపడినాయి. ఆ శబ్దాన్ని వింటుకుంటూ వచ్చిన నర్సు క్రిందపడిన వాటిని యథాస్థానంలో వుంచింది.

"మిష్టర్ శేఖర్! మీరు ఏదో ఆలోచిస్తున్నట్టుంది. ఇప్పుడు పదకొండున్నరయింది. మీకు విశ్రాంతి కావాలి, బాగా నిద్రపోండి." అన్నది నర్సు.

ముసురుతున్న ఆలోచనలను ప్రక్కకునెట్టి నిద్రకుపక్రమించాడు శేఖర్.

* * *

తెల్లవారింది. శేఖర్‌ను పదిన్నరకల్లా స్ట్రెచర్ మీద థియేటరులోనికి తీసుకపోయినారు. శేఖర్ బెడ్‌కు ఎదురుగావున్న కుర్చీలో ఇందిర కూర్చొని వుంది. గదిలోవున్న కిటికీగుండా జన ప్రవాహాన్ని చూస్తూ నిలుచుండి పోయాడు విరల్.

"ఆ ప్తుడు, మిత్రుడు అయిన శేఖర్‌కు ప్రమాదం కలుగకుండా రక్షించే భారం నీదే భగవాన్." అని విరల్ అంతరాత్మ ఆ క్షణంలో దేవుణ్ణి స్తుతించింది.

దూరానవున్న దేవాలయంలోని గంటలుకాబోలు: టంగ్ టంగ్‌మని మ్రోగుతున్నాయి శుభసూచికంగా!

ప్రక్కనేవున్న 'సి' వార్డు సన్నని మూలుగులతో గావురమంటూ వున్నది. అందులో ఉదయంపదింటి నుండి విజిటర్స్ టైమేమో - రోగుల చుట్టాలూ, స్నేహితులూ వచ్చేసి మరింత గందరగోళం చేస్తున్నారు.

స్టెతస్కోప్ మెళ్ళోవేసుకొని హుందాగా డాక్టర్లు స్పెషల్ వార్డువైపు వెళుతున్నారు. మెయిన్ గేటు దగ్గిర ఘూర్ఖా లోపలికిపోతానని పేచీపెట్టుకుంటున్న రిక్షావానితో పోట్లాడుతున్నాడు. పీడియాట్రిక్ వార్డులో కూర్చొనివున్న సిస్టర్స్ ఆఫీసురూమ్‌నుండి బయలుదేరిన ఛీఫ్‌నుచూసి లేచిపోయినసులు కల్పించుకొసాగారు. ఎవరో కొంతమంది ఎవరికోసమో, ఎందుకోసమో, తెలియకుండా వసారాలో అటూ, యిటూ తిరుగసాగారు.

శేఖర్ కండ్లకున్న కట్టు విప్పటానికి వచ్చిన

స్టాఫ్ అడుగుల చప్పుడులో విరల్ వాస్తవంలోకి వచ్చినాడు.

పదకొండింటికల్లా సర్జన్లు శేఖర్ కళ్ళకున్న కట్లు విప్పినారు. కలువరేకులవంటి కన్నులు. సంపెంగ మొగ్గలాంటిముక్కు, విల్లులా వంపు తిరిగిన గులాబిరేకులవంటి పెదవులు, బంగారు ఛాయగల అద్దాలవంటి చెక్కిళ్ళు, కుడి చేతికి పచ్చని గాజులు ఎడంచేతికి చిన్నరిస్టువాచీ వున్న ఇందిరను చూసి శేఖర్ "ఇందూ! బాగున్నావా?" అని అడిగాడు.

"ఆ" ముక్తసరిగా వచ్చింది సమాధానం.

తన ప్రార్థనను మన్నించిన ఆ భగవంతునికి విరల్ హృదయం కృతజ్ఞతలు చెప్పింది.

ఆ రోజే శేఖర్‌ను హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేసినారు.

* *

శేఖర్ రోజూ లాబ్‌కు వెళ్ళి వస్తున్నాడేగాని ధ్యాసంతా ఇంటివద్ద వున్న ఇందిర మీదే! అది వరకు తనతో చనువుగా ప్రవర్తించిన ఇందిర ఇప్పుడు ముభావంగా వుంటుంది. తనతో పరిచయం వున్నదానిలా కూడా ప్రవర్తించటంలేదు. మొహం మీద నిస్పృహను సూచించే రేఖలు, ముడతబడ్డ కనుబొమ్మలు జరుగరానిదేదో జరిగినట్లు సూచిస్తున్నాయి. కారణం ఏమయి వుంటుంది? విర్లిప్తత ఆమె హృదయాన్ని ఎందుకు ఆక్రమించింది? తను ఏ విషయంలోనూ ఆమెను బాధ పెట్టలేదే! తనకు సమాధానం దొరకని ప్రశ్నగా యిది మిగిలి పోయింది. ఏకాంత వాతావరణంలో ఆమె దగ్గరి నుండి సమాధానం పొందాలి ఆమెకింకా చేరువవ్వాలి.

నాలుగు నెలల్లో ఇందిర ఎం. ఎ. చదవటం అయిపోతుంది తరువాత తప్పకుండా ఇందిరను వివాహం చేసుకొని తీరతాడు.

ఆ నాటినుండి ..

ఎదురుగా వున్న కిటికీలోంచి శీతాంశుని చల్లని కిరణాలు పరుపుమీద పడుతుంటాయి. ఆకాశంలో అక్కడక్కడ కొన్ని నక్షత్రాలు మెరిసిపోతూ మనోజ్ఞంగా వుంటాయి. కిటికీ వూసల మధ్యనుండి చంద్రబింబం నిండుగా కన్పిస్తుంటుంది. వస్తున్న వెన్నెల మూన్‌లైట్ వెలుతురులో మంచంపై నృత్యం చేస్తుంటుంది.

ఆ సమయంలో......

భావాల సొగసుతో బరువెక్కిన తన హృదయం నిర్మలత్వం గోచరిస్తున్న ఇందిర పెదవులను కోరుకుంటే...

ఓహ్! తలచుకుంటూ వుంటేనే శరీరం పై మరచి, గగుర్పాటు చెందసాగింది.

అనుభవిస్తే ఇంకెలాగ వుంటుందో! !!

తలుపువద్ద అయిన చప్పుడుతో శేఖర్ ఆలోచనా ప్రవాహానికి నిరోధం ఏర్పడింది.

లోనికివస్తున్న విరల్‌ని నిశితంగా పరిశీలించాడు శేఖర్.

పదిహేను రోజులలో విరల్‌లో ఎంతమార్పు! ఎప్పుడూ చిరునవ్వులు చిందించే ఆ మొహం అంత కళావిహీనంగా వుంటుందెందుకని? ప్రకాశవంతమైన కాంతిరేఖల్ని చిమ్మే ఆకళ్ళల్లో దోబూచు లాడుతున్న ఆ నైరాశ్యమేమిటి?

తరచి తరచి ఎంత ఆలోచించినా కారణం కన బడలేదు శేఖర్‌కు.

కారణం అడుగుదామనుకున్న శేఖర్ పెదాలు మౌనంగానే వుండిపోయాయి

ఇద్దరూ కొంచెంసేపు పిచ్చాపాటి మాట్లాడు కున్నారు, తరువాత శేఖర్ లాబ్‌కు విరల్ ఆఫీసుకు వెళ్ళినారు

ఇరువురుని గమనిస్తున్న 'ఆమె' దర్వాజను తలుపులువేసి, బెడ్‌రూమ్‌లోని మంచంమీద పడు కొంది. ఆమెకళ్ళనుండి అప్రయత్నంగా రెండు కన్నీటిముక్కలు రాలాయి. ఆమె మనస్సు గతం లోకి పరుగెత్తింది.

♦ ♦ ♦

"టెలిగ్రాం మేడమ్" అన్న కేకతో కూర్చుని, తల వంచుకొని ఏదో వ్రాస్తున్న రాజేశ్వరి డోర్ వద్దకువెళ్ళి పేపరుమీద సంతకంచేసి, కవరుచించి చదివింది.

"స్టార్ట్ యిమిడియట్లీ టూ బోంబే, ఐ యామ్ వెయిటింగ్ ఫర్ యూ విరల్. ఫిబ్రవరి 20 అని వుంది.

హఠాత్తుగా వచ్చిన టెలిగ్రాం వలన వెంటనే ఆమె వైజాగ్‌నుండి బోంబేకు ప్రయాణమయింది. స్టేషనులో ఆమెను విరల్ రిసీవ్ చేసుకున్నాడు.

'ఏంబావా! టెలిగ్రాం యిచ్చావు! ఏమిటంత అర్జెంటు" అడిగింది ఆమె.

"నీతో కొన్ని విషయాలు మాట్లాడాలి రూమ్‌కు వెళదాం పద." అని విరల్ నడవసాగాడు.

స్టేషన్‌నుండి బయటపడి ఇద్దరూ టాక్సీ ఎక్కి గ్రహమ్ రోడ్డులోవున్న రూమ్‌కు వెళ్ళినారు.

నాలుగున్నరకల్లా తయారవ్వమని రాజేశ్వరికి చెప్పి విరల్ నిద్రపోయాడు. ఐదింటికల్లా తయారయి, కమలా నెహ్రూ పార్కు చేరుకున్నారు, అక్కడ ఏపుగా పెరిగిన గడ్డిలో విరల్ కర్చీఫ్ వేసుకుంటూ,"ఒకప్పుడు నీకు చెప్పాను నీకు గుర్తుందో లేదో మరి! శేఖర్ అనే ఒక కెమిస్టు నాకు అదృష్ట వశాత్తు స్నేహితుడయినాడని' అని ఆమె మొహం లోకి జవాబుకోసం చూశాడు.

"అవును, గుర్తుంది."

"అతను ఒక ప్రయోగంచేస్తూ దృష్టిని పోగొట్టు కున్నాడు. ఇప్పుడు హాస్పిటల్లో వున్నాడు. ఛీత్కారమైన భావంతో నన్ను అసహ్యించుకోవనే ఉద్దేశ్యంతో నిన్ను ఒక సహాయం చేయమని ప్రార్థిస్తున్నాను."

అర్థిస్తున్న విరల్ రాజేశ్వరి మాట్లాడటంతో ఆగిపోయాడు.

"ఏమిటా సహాయం? చెప్పు. నాకు సాధ్యమయిన దైతే నిస్సంకోచంగా చేస్తాను. సాటి మానవుల మీద కనీస సానుభూతి, ఆదరణ, ఆప్యాయతను కూడ ప్రకటించలేనివారు చాలామంది వున్నారీ లోకంలో. అటువంటివారి జాబితాలోకి చేర్చబడే దుర్దినం నాకింకా రాలేదు"

'అతను ఇందిర అనే రచయిత్రిని ప్రేమించాడు. ఫిబ్రవరి 23 వ తేదీనాడు ఆపరేషన్ పూర్తి అవగానే మొట్టమొదటిసారి ఆమెను చూడాలనే ఉద్దేశ్యంతో వెంటనే రమ్మని టెలిగ్రాం చేశాడు. ఆమె 18వ తేదీ ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్‌తో బయలుదేరి వస్తున్నట్లుగా లెటరు వ్రాసింది మూడు రోజుల క్రితం బోంబే ఎక్స్‌ప్రెస్‌కు షోలాపూర్ దాటిన తర్వాత వాటిల్లిన ప్రమాదం సంగతి నీకు తెలుసుగా! విధి ఆమెను తనలో కలుపుకుంది. మూడు రోజులక్రితం జరిగిన ప్రమాదం అమూల్యమైన సోదరమానవ జీవితాలనేగాక ఆమె జీవితాన్ని గూడా అంకితంగా కోరింది. వెలుగును చూసి చీకటి వికృతిగా నవ్వినట్లు మృత్యుదేవత వారిని చూసి వికటాట్టహాసం చేసింది'

అప్రయత్నంగా ఆమె కళ్ళు చెమ్మగిల్లాయి.

'మరి ఆమె వ్రాసిన లెటరు అందలేదా?'

'ఆ విషాద వార్తను మోసుకొచ్చిన పత్రిక అందిన కొన్ని గంటలకు ఆమె ఉత్తరం చేరింది.

వారిరువురి మధ్య కొన్ని నిమిషాలపాటు నిశ్శబ్దం రాజ్యమేలింది.

నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ, విరల్ మాట్లాడ సాగాడు.

"ఈ సంగతి శేఖర్‌కు తెలియకుండా జాగ్రత్త పడ్డాను. ఆపరేషన్ చేసినతర్వాత ఎదురుగా కోరుకున్నవ్యక్తి వుండాలని, అలా లేనిపక్షంలో బ్రెయిన్ నెర్వస్ ఎఫెక్టువలన మెంటల్‌షాకు రావచ్చునని, ఆమెకోసం విలవిల్లాడి చివరకు ప్రాణాపాయం జరుగవచ్చునని డాక్టరుగారు అన్నారు. ఈ క్లిష్ట పరిస్థితులలో... నిన్ను ఈ పాత్రను నిర్వహించమంటున్నాను.

"బావా! అంత సహాయం నానుండి ఆశించకు. నేను అశక్తురాలిని. నన్ను మన్నించు'

నేను చాలాసేపు ఆలోచించి, ఈ నిర్ణయాని కొచ్చాను. అతను ఒకగొప్ప కెమిస్టు, మొన్ననే పి. హెచ్. డి పొందినాడు. త్వరలో ప్రభుత్వం తరఫున విదేశాలకు వెళ్ళబోతున్నాడు. విజ్ఞాన వేత్తగా పేరుప్రఖ్యాతలుగాంచిన శేఖర్ జీవితం నందనవనంలో ప్రవేశింపబోతున్న నీవు ఎంత అదృష్టవంతురాలవో అది నీ ఊహకు వదిలెయ్యి. ఆమె పోలికలు నీలో వున్నవి కాబట్టి..." చెప్ప బోయి, మధ్యలోనే ఆపుచేసాడు విరల్.

"ఆడంబరాల మేడలలో కలుగుకున్న అనుభూతులను, కలలను కన్న నీ రాజేశ్వరి ఎప్పుడో చని పోయింది బావా? వ్యక్తిత్వం లేని కాలంలో. ఊహ తెలియని వయసులో ఆడంబరంగా వుండా లని ప్రయత్నించాను. నా కళ్ళల్లోకి సూటిగాచూసి, చెప్పుబావా! నన్ను నీవు ప్రేమించటం లేదా?"

"నేనా! నిన్ను ప్రేమించడం ఏమిటి? నిన్ను ఆ దృష్టితో ఎప్పుడూ చూడలేదు. నా ప్రేమను సమాజం ఆదరించదు. నా ప్రేమను లోకం గౌర వించదు. లోకం గౌరవించని ప్రేమకు విలువలేదు. సమాజం ఆదరించని ప్రేమకు సార్థకత లేదు. పొరపాటున నైనా నన్ను మనసులో తలంచకు. ఆ తలంపులకు తలుపులు వేయి రాజీ! ఇరవై సంవత్సరాల క్రితం జరిగిన సంగతి నీకు తెలియదా?"

"తెలియకేం. తెలుసు. మీ అమ్మగారు కులాంతర వివాహం చేసుకున్నారు. అదేగా బావా!

ఇద్దరూ మనస్ఫూర్తిగా యిష్టపడి వివాహం చేసుకున్నారు. అది తప్పు ఎలా అవుతుంది బావా? పెద్దలు చేసినతప్పులకి చిన్నవారు బాధ్యులవుతారా?"

'మరి యింకేం. ఆ సంగతి నీకు తెలుసుగా! మానమర్యాదలకు, నీతి నిజాయితీలకు సుధానిలయంలా వున్న మా కుటుంబాన్ని మీ నాన్న అపహ్యాంచుకున్నాడు. మనకు ఊహ తెలిసినప్పటి నుండి నిన్ను, నన్ను మాట్లాడకుండా వుండేటట్లు కట్టుదిట్టంచేశాడు. కాని మీఅమ్మగారిదయవల్లనేమనం ఉత్తరాలు రాసుకుంటున్నాము లోకపు మాటలు భరించలేక అమ్మ నదీగర్భంలో కలిసిపోయింది. ఈ ఘోరాన్ని భరించలేని నాన్న దుర్వ్యసనాల కలవాటుపడి చివరకు దిక్కులేని చావు చచ్చి, నన్ను దిక్కులేనివాణ్ని చేశాడు. ఇలా మా కుటుంబాన్ని సర్వనాశనం చేసి, వికటాట్టహాసం చేస్తున్న ఈ సమాజాన్ని ప్రతిఘటించే శక్తి లేదు నాకు."

ఆమె కనురెప్పలు మంచులో తడిసిన మల్లెపూవుల్లా కన్నీటి బిందువులతో మిలమిలలాడాయి.

"సమాజం భయపడుతున్న వాడిని కవ్వించి, కవ్వించి వెంటబడుతుంది. వెనక్కి తిరిగి ఎదురు నిలబడితే కుక్కలా తోక ముడుచుకొంటుంది బావా"

'నిశ్చితమైన అభిప్రాయాలతో నేను కల్పించుకుంటున్న పరిస్థితుల్ని సంఘం ప్రతిఘటించుతుంది రాజేశ్వరీ!'

"స్వచ్ఛందంగా, నిర్మలంగా, నిశ్చయంగా కనిపించే నిటిఅడుగున బురద పేరుకునే వుంటుందనే సంగతి నీకు తెలియదా!"

'అతనికోసం నా ప్రేమకే గాదు, చివరకు నాకే సమాధి కట్టినా కట్టబడవచ్చు. నేను చేసే ఈ అపరాధం క్షమార్హంకాని అపరాధమయితే క్షమించకు" అన్నాడు విరల్

ఆవహించిన అంధకారం కార్పొరేషన్ లైట్లు వెలగడంతో మాయమయిపోయింది.

"విరల్! నిష్కామమైన, నీలోనే యిమిడ్చబడి. నీవాడికోసం దహించబడే నీప్రేమ ఉత్తమమయింది మహోద్ధృతంగా, ధమనుల్లోని రక్తం కన్న మిన్నగా ప్రవహించే ప్రేమతత్వాన్ని నీ మిత్రుని జీవితంకోసం త్యాగం చేస్తున్నావు. నీ నిర్ణయం నాకుతెలుసు బావా?

నీ కోసం, నీలాంటి ఉత్తముని కోసం నేను ఈ పాత్ర నిర్వహణ కంగీకరిస్తున్నాను."

ఆ త్యాగమయి నిష్కళంకమైన హృదయం ముందు అతని మనస్సు నమస్కరించింది. ఏదో ఘోరమైన అపరాధం చేసినట్లు అతని కళ్ళల్లో పశ్చాత్తాప భావం, దానితోబాటు కృతజ్ఞతా భావం గోచరించింది

* * *

పదింటికి ఆఫీసుకని వెళ్ళిన విరల్ రాత్రి ఏడు గంటలయినా రూమ్‌కు రాలేక పోవటంతో హాల్లో వున్న శేఖరానికి ఆశ్చర్యం కల్గింది. ఆలోచనలతో సతమత మవుతున్న శేఖర్ బయట వినబడిన శబ్దానికి తేరుకొని తలుపుతీసాడు. ఎదురుగా ఎవరో అపరిచితుడు. ఒక కవరు తనచేతిలో పెడుతూ, మరాఠీలో చెప్పాడు విరల్ ఈ కవరును అందజేయమన్నాడని. థాంక్సుచెప్పి, అతను వెళ్ళిపోయిన తర్వాత కవరు విప్పి, చదువసాగాడు. విశ్వం హస్తాక్షరి చెబుతున్నది,

"డియర్

ఎప్పుడో ఒకప్పుడు ఈ రహస్యం బయటపడక పోదు, అందుకే ఇంత త్వరగా నీకు చెప్పటం! ఇందిర మొన్న జరిగిన రైలు ప్రమాదంలో చనిపోయింది. ఇందిర స్థానాన్ని రాజేశ్వరి పూర్తిచేయలేకపోయినా, నాకు తెలుసు. నీవు రాజేశ్వరిని అన్యాయం చెయ్యనని! దిక్కులేని వాణ్ని. నన్ను చేరదీశావు. నీ ఆత్మీయతతో నన్ను ముగ్ధుణ్ని చేశావు ఇంకా నీ గురించి రాస్తే నిన్ను అతిగా పొగిడినట్లు అవుతుందేమో!

తన 'ప్రేమ'ను అపిరిచేసుకుంటూ నీ జీవిత నందనవనంలో కోటి మల్లియలు విరిసిల్లేలా ప్రవేశించిన ఆమె. తనను తానే దహించుకుంటూ, మహోజ్వలంగా నీ జీవితంలో వెలుగబోతున్న రాజేశ్వరిని స్వీకరించు

నీ వమక్షంలో నా పాత్ర ముగిసిపోయింది. ఈ కథ కోర్దో, గొప్పో అయి పోవస్తూంది. ఇక నేను ఉన్నా లేకపోయినా ఒకటే. ఇంకా నా పాత్రను నేను నిర్వహించటం సంభవిస్తే ఈ కథ విషాదాంతంగా మారిపోవచ్చు

ప్రేమ, అనురాగం, ఆదరణ, ఆప్యాయత, సానుభూతి మొదలగు మానసిక ప్రవృత్తుల సంఘర్షణలతో వసంతాలు విలసిల్లే మీ జీవిత చరిత్రల్లోంచి నిష్క్రమిస్తున్న ఈఅభాగ్యుని గురించి వెదకడం, బాకబుబ చేయకండి.

నా గ్గింటికి వెళ్ళే ప్లేన్‌లో వెళ్ళిపోతున్నాను. నా ప్రయాణానికి గమ్యం అంటూ లేదు. ఏ సుదూర

# సోదరునికి సాదర సందేశం

— 'శివసత్య'

నల్లని మూకుడు ఆకాశం
తెల్లని తారకలు చిల్లులు
నాఊహాలు వ్రేలాడే దారపుకొనలు.
వానికి కట్టిన ఎర్రమందారం
నా దివ్యోజ్వల భాంతం
నాకు ఎల్లలు లేవు
అనంత దూరాలలో
తళ తళలాడే తారల కావల
విహరిస్తాయి నా ఊహాల
రెక్కల విహంగాలు.
అంతరాళాల్లో రగిలే
క్రోధాగ్ని గోళాల్ని ఆర్పివేసి
ప్రగతి సూర్యులను
ఉదయింప జేస్తాను.
అరచేతిలో స్వర్గాన్ని చూపే
ఆత్మ వంచకులను పట్టి
ఘూర్జర బట్టి
అందరి వేదన నా బాధగా
అనుభవిస్తాను.
అమరవీర జవానుని త్యాగఫలం
విజయం నడ్డించిన వి స్మరి.
అపజయాన్నడ్డిన సూరి
వీరనారి అర్పించిన
ఏకైక కుమార
అమరసింహ కిశోరి
మాతృదేశ సమగ్రతా
సంరక్షణ సమరంలో
ఆత్మార్పణ గావించిన
అరివీర భయంకరుని
ఆత్మేశ్వరి అనద కారాదు
నా కర్మభూమి విజయ జీగేపమీద
అపప్రథ తేరాదు
ఈ నా గేయం జాతికి ఉపద
కావున, ఓ సోదరుడా
పనిదొంగల పరిమార్చే
పని నీ కిస్తున్నా
దీర్ఘనిద్ర పోవుచున్న
మందిని మేల్కొల్పే
మందును నీ కిస్తున్నా
శబ్ద శుద్ధిలేని మాట
నే ననడం లేదిక్కడ
సౌజన్యం స్థాపించి
సహజీవన సహకారం
ధరను పునః ప్రతిష్ఠించి
అభ్యుదయ పథం వైపు
జాతిని నడిపించగ
ఈ మహోదయ తరుణంలో
ధర్మదీక్ష వహియించుము
సోదరుడా ఓ నా ప్రియతమ
సోదరుడా !

# విజ్ఞానప్రగతి

## మర మనిషి సహాయంతో అంగారకునిపై జీవాన్వేషణ

అంగారకగ్రహం మీద ప్రాణకోటి వుందా లేదా అన్నవిషయంపై ఎంతో దీర్ఘకాలంగా శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్నారు: చర్చలు జరుపుతున్నారు. పరిశోధనలు జరపడానికి తగిన పరికరాల్ని. అలాగే సమాచారాన్ని సేకరించి. భూమికి పంపే సాధనాల్ని రూపొందించారు. ఇక మిగిలివున్న సమస్య అంగారక గ్రహంపై జీవకోటి వుందా లేదా అన్నదే. ఈ సందర్భంగా. సోవియట్ యూనియన్. అమెరికాలు. అంగారక గ్రహ రహస్యాల్ని ఛేదించడానికి కృత్రిమ ఉపగ్రహాల్ని పంపించారు. వీటిద్వారా సమాచారాన్ని సేకరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

అంగారక ఉపరితలంపై ఆటోమేటిక్ జీవశాస్త్ర పరిశోధనాగారాల్ని నెలకొల్పేసమయం ఎంతో దూరంలో లేదు. అంగారకగ్రహంపై జీవం వుందా అన్న సమస్యను మరమనిషి (రోబట్) పరిష్కరిస్తాడు. అత్యంత క్లిష్టమైన పరిశోధనల్ని ఎంతో విజయవంతంగా యాంత్రీకృత రోదసీనౌకలు జరపడం మనం విన్నాం. శుక్రగ్రహ వాతావరణంలో ప్రయాణం చేయడం, లూనాఖోద్ 1 ప్రయాణం, చంద్రునిమట్టి భూమిమీదకు తెప్పించడం. ఇవన్నీ యాంత్రీకృత రోదసీనౌకల అద్భుతకృత్యాలకు కొన్ని ఉదాహరణలు మాత్రమే.

ఒక నూతనతరహా యాంత్రీకృత పరికరాన్ని రూపొందించవలసిన అవసరం వుంది. ఇది, నిరేంద్రియ పదార్థాలనుంచి జీవపదార్థాన్ని కనుగొనే శక్తికలిగి వుండాలి. ఇదిచాలా అసాధ్యంగా కనిపిస్తుంది. దేనికి జీవంవుందో, దేనికి జీవంలేదో కనిపెట్టే శక్తి మానవునికే వుందని అంతా చెప్పగలరు. యంత్రమానవునిలో జీవంలేదు. నడిపిస్తే నడిచే సాధనం. కనుక, ఇది జీవపదార్థానికి, నిర్జీవ పదార్థానికి తేడా కనిపెట్టలేదు. కాని, ఈ రెండింటికి తేడా కనిపెట్టగల యంత్రమనిషిని రూపొందించడం సాధ్యమేనంటున్నారు శాస్త్రజ్ఞులు.

సరే, అంగారకునిపై చేయవలసిన పరిశోధన ఏమిటి? అంగారక గ్రహంమీద ప్రాణికోటిగాని. వృక్షకోటి చిహ్నాలుగాని వుంటాయన్న ఆశను శాస్త్రవేత్తలు వదిలేసుకున్నారు. వీరి లక్ష్యమల్లా, అంగారక గ్రహంపై ఆటోమేటిక్ జీవశాస్త్ర పరిశోధనాగారాన్ని నెలకొల్పడమే. జంతువుల, మొక్కల జాడలు కనుగొనడమే రోబట్ కర్తవ్యం.

భూమిమీద వుండే అనేక సూక్ష్మ ప్రాణులు, అంగారక గ్రహవాతావరణంలో కూడా జీవించగలవని తేలింది. రసాయనిక దృష్ట్యా చూస్తే, అంగారక గ్రహం మీద జీవం ఆవిర్భవించి అభివృద్ధి చెందివుండాలి. కనుక, అంగారక గ్రహంమీద సూక్ష్మప్రాణి వుందో లేదో తెలుసుకోవాలి భూమిమీద వుండే బాక్టీరియా. రేవంగై. ఫంగస్ మొదలైనవి అంగారకుని మీద వున్నాయేమో కనిపెట్టాలి. దున్నిన ఒక గ్రాము మన్నులో 2 000 నుంచి 3 000 మిలియన్‌ల బాక్టీరియాలు వుంటాయి. వీటిలో 1000 బాక్టీరియాలునల్లమట్టిలో కనిపిస్తాయి. అలాగే, సముద్రాల్లోనూ, సాగరాల్లోనూ. నదుల్లోనూ, చిన్న చిన్న చెరువుల్లోనూ నివశించే సూక్ష్మక్రిములు వుంటాయి. ఇవి కంటికికనిపించవు అల్గే, ఎమిబాలాంటి ఏకకణ జీవులు అనేకం వుంటాయి. భూమిపై వుండేగాలి అంతా ఇటువంటి సూక్ష్మజీవులతో నిండి వుంటుంది

కనుక ఈ రకమైన సూక్ష్మక్రిములు అనేకం అంగారక గ్రహ వాతావరణంలో కూడా వుండి వుండవచ్చు. ఆటోమేటిక్ జీవపరిశోధనాగారం చేయవలసిన మొదటిపని ఏమంటే, అంగారక మట్టిని, వాతావరణాన్ని పరిశోధించాలి అంగారక ఉపరితలంలో వివిధ ప్రాంతాల్లో మట్టిని సేకరించాలి. అలాగేఅంగారక గాలిని జాగర్తగాపట్టాలి. అంగారక గ్రహంమీద ప్రాణియొక్క జీవరసాయన శాస్త్రానికి మనకు తెలిసిన శాస్త్రానికి ఎంతో భేదం వుంది

ఈ అంశాలన్నింటినీ దృష్టిలో వుంచుకొని శాస్త్రజ్ఞులు యాంత్ర మానవుణ్ని తయారుచేయాలి. ఇది ఎంతో కష్టసాధ్యమైన విషయమే. అయినా శాస్త్రజ్ఞులు దీనిని రూపొందించంలో కృతకృత్యులు కాగలరని, అంగారక రహస్యాలు ప్రపంచానికి వెల్లడించగలరని ఆశిద్దాం. ★

---

తిరాను వెళ్ళిపోతానో- లేక ఎక్కడైనా స్థిరపడతానో నాకే తెలియదు.

క్షమిస్తారనే ఆశతో,
మీ విరల్:

ఉత్తరాన్ని చదివిన శేఖర్ త్వరగా మేడమెట్లు ఎక్కసాగాడు రాజేశ్వరికోసం. నియాన్ బల్బు వెలుగులో ఆమె మంచం మీదుందని గుర్తించాడు. ఆమె నిశ్చలంగా. ప్రశాంత వదనంతో నీలినీడలు ఆవరించిన నైనాలతో నిద్రపోతున్నట్లు - ప్రక్కనే 'పాయిజన్' అని ఎర్రని అక్షరాలతో లేబిల్ వున్న సీసాని చూసి, జరిగిన సంగతిని వెంటనే అర్థం చేసుకున్నాడు శేఖర్.

"శిరల్ :

వారిని ఇంకా చిత్రవధ చెయ్యటం నాకిష్టం లేదు, విన్న వారు వచ్చి అడిగారు నా ప్రవర్తనకు కారణమేమిటని. ఎంతో బుజ్జగించినా, లాలించినా, విసుక్కున్నా నేను సమాధానం చెప్పలేదు వారికి.

ప్రకృతిలో క్షణక్షణం సంభవించే మార్పులలో ప్రేమలోని మధురానుభూతిని తాత్కాలికంగా పొందినవారిని, శాశ్వతంగా అంటిపెట్టుకొని తాత్కాలికపు అనురాగాన్ని నేను పొందేంత శక్తి నాలో లేదని విన్నటి వారి సంభాషణనుబట్టి నిశ్చయించుకున్నాను.

ఈ పాత్ర నిర్వహణ నేను చేయలేను. నా అశక్తతకు మన్నించు. నాకోసం ఓ కన్నీటిబొట్టు రాలిస్తే

ధన్యురాలిని.
నీ రాజేశ్వరి"

అక్షరాలను శేఖర్ చదవాలని కాబోలు! కాగితం గాలికి రెప రెపలాడుతూ అతని దృష్టి నాకర్షించింది. సీసాలేబిల్ పైనున్న ఇంగ్లీషు అక్షరాలను చదివి, అది తక్కువరకమైన పాయిజన్ అని గుర్తుకువచ్చి, హాల్లో వున్న ఫోన్‌ను రింగ్ చేయటానికి వురికాడు శేఖర్. ★

---

## ఝాన్సీరాణి లక్ష్మీబాయి

[36 వ పేజీ తరువాయి]

అంతదూరం మోసుకొచ్చిన గుర్రం అక్కడే ప్రాణాలు వదిలింది.

యమునానది వొడ్డున మళ్ళీ ఒక సారి ఝాన్సీ రాణి చేతుల్లో ఇంగ్లీషువారు వోడిపోయారు.

రాణి గ్వాలియార్‌ని ఆక్రమించు కున్నది. మళ్ళీ మళ్ళీ ఇంగ్లీషు సైనికులు ఆమెను ముట్టడించారు. రణ రంగంలో లక్ష్మీబాయి స్నేహితురాళ్ళు 'రానా' 'మందిరా' అనే వారు శౌర్య సాహసాలతో విజృంభించారు. ఇంతకు పూర్వం రాజు దగ్గర నృత్యగానాలు చేసే వారంతా రాణి దగ్గర గొప్ప వీర నారీ మణులుగా మారిపోయారు. అంతమందిస్త్రీలను యుద్ధంలో చూసి ఇంగ్లీషువారు చకితులయ్యారు.

అయితే యుద్ధం ఇంతటితో ముగియలేదు మళ్ళీ ఈ సారి క్యూరోజ్ వచ్చి ముట్టడించటంతో రాణి పద్మవ్యూహంలో చిక్కుకున్నది. భారతీయులకు మొదటినుండేవున్న బలహీనతకొత్తవుతో సమానంగా క్రొత్త ఆయుధాలు లేక పోవటం. అదే ఈ సారి కూడా దెబ్బతీసింది. ఇంగ్లీషువారు తుపాకులతో పోరాడితే భారతీయులుకత్తులతో పోరాడారు.

పద్మవ్యూహంలో చిక్కుకున్న రాణి సాహసంతో సైన్యాన్ని చీల్చుకుంటూ దాటుకుని పోయింది, కాని దాటటానికి వీలులేకుండా ఏరు ఒకటి అడ్డువచ్చింది.

గుర్రం క్రొత్తది దాటలేక పోయింది. ఇంతలో సైనికులు చుట్టుముట్టారు. రాణి ఒక్కతి. శత్రుసైన్యం అపారం. అయినా సాహసంతో పోరాడి గాయపడింది.

గాయపడినా ఆడబెబ్బులిలాగా వారితో పోరాడింది. చివరకు వీరస్వర్గాన్ని అలంకరించింది. ఆమె చనిపోయినపుడు ఆమెవయస్సు 23 సంవత్సరాలు మాత్రమే.

నిజంగా ఆమె మానవమాత్రురాలు కాదేమో. మనల్ని వుద్ధరించటానికి ఈ భువిపై వెలసిన దివ్యజ్యోతి.

చిన్నవయస్సులోనే అంతులేని పరాక్రమం చూపి ధన్యురాలయింది. భారతీయులకు వెలుగుబాటలు చూపించింది. ఆమె శౌర్యసాహసాలు చూసి ఆంగ్లేయులే విస్తుపోయారు.

ఝాన్సీనగరంలో ఇప్పటికీ గుర్రమెక్కి యుద్ధం చేస్తున్నట్లుగా ఆమె విగ్రహంవున్నది.

ఇంగ్లీషువారు చరిత్రలో ఆమె పేరు లేకుండా చేయాలని ప్రయత్నించవచ్చును. విజానికి వురివేసి గొంతు బిగించవచ్చును. అయినా సరే ఒక్క భారతీయులే కాదు. ప్రపంచంకూడా ఆమెను కలకాలం గుర్తుంచుకుంటుంది. ★